


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 283 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 24-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ!

**- దాని అడుగుజాడల్లోనే నీట్ స్కాం.. సీబీఎసఈ ఫలితాల్లోనూ ఘోర వైఫల్యం - తెలంగాణలో 27 మంది ఇంటర్ పిల్లల్ని పొట్టనబెట్టుకుంది - మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, జులై 23 (వన్‌నేషన్): వివాదాస్పద గ్లోబరీనా కంపెనీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ కంపెనీతో కేటీఆర్‌కు నిజంగా సంబంధమే లేకుంటే దానిపైవిచారణ కోరుతూ సీసీఎస్‌లో ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి సదరు కంపెనీ అక్రమ లావాదేవీలన్నీ బయటికి తీస్తామన్నారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా అడ్వయిజరీ కమిటీ హాల్లో గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్లోబరీనా సంస్థకు ఇంటర్ పరీక్షా పత్రాలు దిద్దే కాంట్రాక్టును అక్రమంగా కట్టబెట్టారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఆ కంపెనీ తప్పిదాల వల్ల 2019లో 27 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అప్పుడే ఆ కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, క్రిమినల్ కేసు కట్టి లోపల వేయాల్సి ఉందని చెప్పారు. కేసీఆర్ అలా చేయకుండా వదిలేయడం వల్ల ఆ కంపెనీ కో ఎంఫ్ట్‌గా పేరు మార్చుకుని సీబీఎస్సీ ప్రశ్నాపత్రాలు దిద్దే కాంట్రాక్టు పొందిందని అన్నారు. సీబీఎస్సీ పరీక్షల నిర్వహణలోనూ ఇవే తప్పులు జరిగాయన్నారు. ఈ అవకతవకల ఆదర్శంగానే నీట్ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో కేటీఆర్‌కు ఏ సంబంధం లేకుంటే ఆ కంపెనీ అవకతవకలపై విచారణ కోరుతూ సీసీఎ?సలో ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి జన్వాడ ఫామ్ భూములు ఏ రాజుల నుంచి కేటీఆర్‌కు వచ్చాయి? గ్లోబరీనా కంపెనీలో ఉన్నది ఏ రాజులు? ఆ రాజుల వెనుక ఉన్న యువరాజు? ఎవరు అన్న వివరాలు, లావాదేవీలు అన్నీ బయటికి వస్తాయని చెప్పారు.

## నీట్ పేపర్ లీకేజీపై నిరసన

**కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టు కు నిరసనగా బోడుప్పల్, ఘట్కేసర్‌లో భారీ ర్యాలీ**




ఘట్కేసర్ / జులై 23 /వన్ నేషన్ : నీట్ ప్రవేశ పరీ క్షా పేపర్ లీకేజీ వ్యవహారం లో కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న మొండి వైఖరిని, విద్యార్థుల ఆందోళనలను అణచివేస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేశా యి. ఈ క్రమంలో, విద్యార్థు లకు మద్దతుగా శాంతియు తంగా నిరసన వ్యక్తం చేస్తు న్న ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండి స్తూ మల్కాజ్‌గిరి నగరపాల క సంస్థ పరిధిలోని బోడుప్ప ల్ మరియు ఘట్కేసర్ సర్కిళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. కేంద్రం తీరుపై నిప్పులు చెరిగిన నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఇన్చార్జి గజ్జల కాంతం, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి బండి, శ్రీ రాములు, కర్రె రాజేష్, బొమ్మక్ కళ్యాణ్, అనిల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాట మాడు తోందని ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీకేజీపై బాధ్యతాయు తమైన ప్రతిపక్షంగా నిలదీస్తున్న అగ్రనేతలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండిపడ్డారు. విద్యార్థుల పక్షాన పోరాడు తున్న నాయకులను అణచి వేస్తే చూస్తూ ఊరుకోబోమ ని హెచ్చరించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులుఈ నిరసన ర్యాలీ లో మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ, రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి మద్దతుగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ర్యాలీగా సాగారు. నిరసన కార్యక్రమం శాంతియుతం గా కొనసాగినప్పటికీ, కాంగ్రెస్ నేతల అరెస్టు పట్ల కార్యక ర్తల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించా లని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ: మాజీ మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి / జులై 23 /వన్ నేషన్ : నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతుంటే, వారికి అండగా నిలవడమే కాకుండా, కేంద్రంలోని బీజే పీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకు డు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ అమర్ సింగ్ మండిపడ్డారు.ఈ సందర్భం గా ఆయన మీడియాతో మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు న్న కేంద్ర ప్రభుత్వం, ఆ తప్పులను కప్పిపుచ్చు కోవ డానికి ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తోంది. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుంది, అయితే ప్రధాని మోదీ నివాసం వద్ద శాంతి యుతంగా నిరసన తెలుపు తున్న రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని పోలీసు లు బలవంతంగా లాక్కెళ్ల డం, పట్ల వ్యవహరించిన తీరు అత్యంత దారుణం" అని ఆయన విమర్శించారు. అమర్ సింగ్ మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ గొంతు నొక్కడం ద్వారా దేశ ప్రజల గొంతును నొక్కాలని ప్రభు త్వం చూస్తోంది. రాహుల్ గాంధీ పోరాటం వ్యక్తిగతం కాదు, అది కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమా న్ని ఆపే ప్రసక్తే లేదు. విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయా లి మరియు ఈ కుంభ కోణంపై సమగ్ర విచారణ జరపాలి" అని డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వా మ్యం ప్రమాదంలో ఉందని, నిరంకుశ పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మేయర్ అమర్ సింగ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రె స్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై మేడిపల్లిలో కాంగ్రెస్ నిరసన




మేడిపల్లి, జులై 23 (వన్ నేషన్): ఏఐసీసీ ఆదేశాల మేరకు, అగ్రనేత రాహుల్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ అగ్రనేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసి స్తూ మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాలపిట్ట చౌరస్తాలో శాంతియుత ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను, ప్రతిపక్షాలపై జరుగుతున్న అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నిరసనలో డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు సుభాష్ నాయక్, అనంతరెడ్డి, నవీన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బచ్చురాజు, కో-ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.





9948222240

# నూతన ఎస్ఐ గోపాటి సతీష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 23, (వన్ నేషన్):** రామన్నపేట నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గోపాటి సతీష్ ను గురువారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులు,ఏటేలి పరమేశ్,యూత్ కాంగ్రెస్ మండల.ఉపాధ్యక్షులు,కేస సాయి, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ జలంధర్, కో,కో ఆర్డినేటర్ కేస సందీప్, మండల యూత్ నాయకులు రుద్రాల విక్కీ సాయి, పగుడాల భరత్, కప్పల బలరాం, తదితరులు పాల్గొన్నారు.



# తమిళ సాహిత్య, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా 'నం ఉరథ చింతనై' 18వ వార్షికోత్సవం

**హైదరాబాద్, జూలై 23 (వన్ నేషన్):** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మినీ హాల్‌లో 'నం ఉరథ చింతనై' హైదరాబాద్ శాఖ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. తమిళ భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణకు అంకితభావంతో నిర్వహించిన ఈ వేడుకలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ తమిళ కవులు, రచయితలు సాహిత్య విలువలు, భాషా వికాసంపై ప్రసంగించారు. కవితా పఠనాలు సాహిత్యాభిమానులను అలరించగా, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. అలాగే 'ఉరథ చింతనై' ప్రత్యేక సంచికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి 'ఉరథ చింతనై' కార్యదర్శి శ్రీ ఉదయం రామ్, అధ్యక్షురాలు శ్రీమతి పద్మిని పట్టాభిరామన్, హైదరాబాద్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి రామతిలకం, కార్యదర్శి (శాస్త్రవేత్త) శ్రీ రాజు హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రముఖ విజిల్ గాయకుడు డాక్టర్ శివప్రసాద్ తన విశిష్ట విజిల్ సంగీత కచేరీతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆయన ప్రదర్శనకు సభికుల నుంచి ఘనమైన ప్రశంసలు లభించాయి. ఈ వేడుకల్లో హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తమిళ సాహిత్యాభిమానులు, కళాప్రేమికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమిళ భాషా వైభవాన్ని, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.




## ఉద్యమకారుల గుర్తింపు కమీటి

**హైదరాబాద్, జూలై 23 (వన్ నేషన్):** ఉద్యమ కారుల గుర్తింపు కమీటి తెలంగాణ రాష్టం. ఆయా తెలంగాణ అడ్వకేట్ J.A.C తరువున విన్నవించు విషయం. తెలంగాణ ఉద్యమంగా అడ్వకేట్స్ పాత్ర సరించి మీకు బాగా సుపరిచితము: కనుక మా స్వాయవాదుల తరుపున ప్రధాన డిమాండ్స్. ఆరోగ్య భీమా : 50, స,,లు దాటిన ఉభ్యమ నాయవాదులకు. నెలసరి గౌరవ భృతి . (ప్రభుత్వ నియమకాలలో రాజకీయ, ఇ్యడిషియిం ఉద్యమ న్యాయిరాదులకు 655నం కల్పించాలి. ఎలక్షన్ మెనిఫెస్టోలో చెప్పిన విదంగా 250 గజాల ఇంటి స్థలాన్ని రవ్యలైన వారికి ఇవ్వాలు. ఉద్యమంలో గాయపడిన వారికి ప్రత్యేక భృతి కంది ఉద్యమంగా పారి అ్వగం చేసినావారి కుటుంబం) వ్యక్తులకి ఉద్యోగాలలో 6వకాశం కల్పంచా.



# సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 2.50 లక్షలు పంపిణీ

**మియాపూర్, జూలై 23 (వన్ నేషన్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ కి చెందిన శ్రీ నాగభూషణ రావు గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన CMRF - LOC మంజూరి పత్రాన్ని గౌరవ మాజీ కార్పొరేటర్లు శ్రీ కొత్త రామారావు గారు, శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ గార్ల తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు. ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు పేదల పక్షపాతి అని PAC చైర్మన్ గాంధీ గారు పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. PAC చైర్మన్ గాంధీ గారు ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



# శాంతియుతంగా నిరసన ర్యాలీ లో పాల్గొన్న పున్న గణేష్ నేత

**ఎల్బీనగర్, జూలై 23 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం శ్రీ రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక ఉపేందర్ రెడ్డి, టీ= నగర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల మీద అమాంశంగా ప్రవర్తించి లాఠీ చార్జి చేసినందుకు నిరసనగా భావి భారత ప్రధాని లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ జీ అరెస్ట్ కు నిరసనగా శాంతియుతంగా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత మాట్లాడుతు 12 సంవత్సరాల బిజెపి పాలనలో 152 సార్లు ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిని అరెస్టు చేయకుండ 7.5 కోట్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారు. నీట్ సహా అనేక ప్రశ్నాపత్రాల లీకేజీలతో కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలో పడేశారు, దోషులంతా స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారు, దీనికి మౌనంగా ఉన్న ప్రధానమంత్రి మోడీ గారు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించాలని లేదా మంత్రివర్గము నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, రామకృష్ణ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, పెద్దవూర సైదులు, యాదవ రెడ్డి, దుర్గాప్రసాద్, వెంకటరమణారెడ్డి, దుబ్బాక శేఖర్ ,ాఖ మహమ్మద్, జెల్లా జగన్నాథం, అక్బర్, జ్ఞానేశ్వర్, చిలక రాజు సాయికుమార్, పొట్ట బత్తిని నగేష్, కందుకూరి సుదర్శన్, గుణగంటి రమేష్ గౌడ్ నబి, షఫీ ,పటేల్, కృష్ణారావు, టీ=, మల్లేష్ యాదవ్ దోర్నాల చంద్రమౌళి, శ్రీనివాస్ గౌడ్, మణిదీప్, జహంగీర్, అక్రమ్ , సంతోష్ ,యాదయ్య , రాజు నాయక్ ,ప్రేమ్ నాయక్, నరసింహ ,సాలిక్, సలీం,రేణుక, విప్లవ రెడ్డి, నగేష్, మంజుల, స్వరూప ,ఈశ్వరి పార్వతమ్మ ,శ్వేత స్వరూప, జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట సామగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు జూలై 23 MD యూసుఫ్ (వన్ నేషన్):** ఎమ్మిగనూరులోని ఆర్&బీ అతిథి గృహంలో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.బి ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని సిద్ధం చేసేందుకు ఉపయోగపడే నూతన ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలు మరియు అవసరమైన వంట సామగ్రిని కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం మరియు బాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ గ్రాట్యుటీ అమలు చేయడంతో పాటు, వివిధ సంక్షేమ చర్యలను అందుబాటులోకి తీసుకువస్తోం దని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తల సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, టీడీపీ పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి గారు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులు సంక్షేమం కోసమే టిడబ్ల్యూజేఎఫ్

### TWJF యూనియన్ లో చేరిన మేడ్చల్ కు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు

**హైదరాబాద్, జూలై 23 (వన్ నేషన్):** జవహర్ నగర్ కాప్రా మండలం ఏఎస్ రావు నగర్ లో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ సర్కిల్ సీనియర్ జర్నలిస్టు కలుకూరి ఎల్లయ్య, కాడిగల శ్రీకాంత్, జవహర్ నగర్ కు చెందిన ఆర్ సి శ్రీకాంత్ తో పాటు పలువురు జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) లో చేరారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు ఎస్ కె సలీమా చేతుల మీదుగా సభ్యత్వం ఇచ్చి ఆహ్వానించారు. జర్నలిస్టుల హక్కులు సంక్షేమం పట్ల ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యేందుకే టిడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నామని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష్యుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్,మేడ్చల్ నియోజకవర్గం కన్వీనర్ అంబాల విష్ణు,జిల్లా నాయకులు సుధాకర్, చిక్కుడు నర్సింహ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- 30న చలో కలెక్టర్ జయప్రదం చేయండి**



**ఎమ్మిగనూరు జూలై 23 (వన్ నేషన్):** మున్సిపల్ రంగంలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు జే నాగరాజు కే ఇస్మాయిల్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారం విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం పాలకులు మా ప్రభుత్వము వస్తే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వము మున్సిపల్ కార్మికులు 17 రోజులు సమ్మె చేస్తున్నప్పటికీ పారిశుద్ధ కార్మికుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. కూటమి ప్రభుత్వం పాలకులు మా ప్రభుత్వము వస్తే ఆరు నెలల లోపు పారిశుద్ధ్య కార్మికులను ఇతర సెక్షన్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు రెగ్యులర్ గాని హైకోర్టు తీర్పులు గాని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. జీవో నెంబర్ 975 673 వీటి ద్వారా పురపాలక 14 రకాల సేవలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పారిశుద్ధ్య ఇతర కార్మికులకు ఉద్యోగ భద్రత కు ముప్పు వాటిల్లుతుందని కాబట్టి ఈ జీవోలను రద్దు చేసి కార్మికులను రెగ్యులర్ చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మెడికల్ సెలవులు ఇవ్వాలని, వారసత్వ హక్కు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లపై జూలై 30వ తేదీ కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు కార్మికులు ధర్నాకు ఎక్కువ సంఖ్యలు రావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. డిమాండ్ల పత్రం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే కాజా, యు లక్ష్మన్న, కే గోరు భాష శాంతిరాజు, రవి, నరసప్ప, ఆరిఫ్ కార్మికులు పాల్గొన్నారు

# రైతు లోకానికి అండగా ఉంటాం

**-ఎమ్మిగనూరు మార్కెట్ యార్డును ఆధునీకరిస్తాం: ఎమ్మెల్యే బీవీ**



**ఎమ్మిగనూరు జూలై 23 (వన్ నేషన్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తీసుకువచ్చిన పంట తడిసి నష్టపోవడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మార్కెట్ యార్డ్ లో మార్కెట్ యార్డ్ కమిటీ తో సమావేశం నిర్వహించారు. అలాగే మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధిత రైతులకు సాధ్యమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మౌలిక వసతుల లోపం వల్ల ఒక్క రైతు కూడా నష్టపోకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మార్కెట్ యార్డులో తలెత్తిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ ఆధునిక సౌకర్యాలతో యార్డును అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ పాలనపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు గుప్పించారు. మార్కెట్ యార్డులో డ్రైనేజీ సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోందని రైతులే చెబుతున్నారని, 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. ఆ ఐదేళ్లలో మార్కెట్ యార్డుకు ఎంత నిధులు కేటాయించారో, ఎన్ని గోదాములు నిర్మించారో, డ్రైనేజీ అభివృద్ధికి ఏ పనులు చేపట్టారో ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే డా. బి.వి. మోహన్ రెడ్డి హయాంలోనే ఈ మార్కెట్ యార్డు ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ ఘటనకు ముందుగానే కూటమి ప్రభుత్వం మార్కెట్ యార్డు ఆధునికీకరణకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు గోదాముల అభివృద్ధికి రూ.32 లక్షలు, తాగునీటి వసతులకు రూ.10 లక్షలు, విద్యుద్దీకరణ పనులకు రూ.10 లక్షలు, సీసీటీవీ నిఘా వ్యవస్థ ఏర్పాటుకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని వివరించారు.

వ్యవసాయ రంగ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొంటూ, గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఎమ్మిగనూరు మార్కెట్ యార్డును జాతీయ వ్యవసాయ మార్కెట్ (e-NAM) ప్లాట్‌ఫారంతో అనుసంధానం చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 218 మార్కెట్ యార్డుల్లో కేవలం 33 యార్డులకు మాత్రమే ఈ అవకాశం దక్కగా, అందులో ఎమ్మిగనూరు ఒకటిగా నిలవడం గర్వకారణమన్నారు. ఆదోని--ఎమ్మిగనూరు మధ్య ఇంటర్-మార్కెట్ ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ద్వారా రూ.3.44 కోట్ల విలువైన వ్యాపారం జరిగి, రైతులకు నేరుగా డిజిటల్ చెల్లింపులు అందించిన విషయాన్ని గుర్తుచేశారు.

భవిష్యత్తులో శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థ, అత్యాధునిక గోదాములు, సురక్షిత నిల్వ సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించి ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డును రాయలసీమలోనే ఆదర్శ రైతు-కేంద్రక మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బీవీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఎం కల్పన, కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, పట్టణ పార్టీ అధ్యక్షులు మాచని మహేష్, పట్టణ పార్టీ కోశాధికారి విజయలక్ష్మి, ఎమ్మిగనూరు మండల పార్టీ అధ్యక్షులు కేటి వెంకటేష్ గోనెగండ్ల మండల నాయకులు తిరుపతయ్య నాయుడు, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు ఉధృతంగా కొనసాగిన దస్తావేజు లేఖరుల సమ్మె



**ఎమ్మిగనూరు జూలై 23 (వన్ నేషన్):** దస్తావేజులేఖర్ల ఉపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 396 వెంటనే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మినూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగో రోజు పెన్డౌన్ కొనసాగింది. గురువారం ఈ సందర్భంగా దస్తావేజులేఖరుల సంఘం తాలూకా అధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ఎస్కే కేంద్రాలు ఏర్పాటు చేసి దస్తావేజులేఖర్ల కడుపు కొట్టాలని చూస్తోందని ఆరోపించారు ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తిని నమ్ముకొని ఎన్నో వేల కుటుంబాలు బ్రతుకుతున్నారని తెలిపారు. ఈ జీవో వల్ల కుటుంబాలకు ఉపాధి లేకుండా పోతుందని వాపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీవోను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖరులు భీమిరెడ్డి ప్రసాదు సత్తన్న రంగస్వామి మల్లి, సోమేష్ యాదవ్,రవికుమార్, చాంద్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఎమ్మార్పీఎస్

**- విద్యార్థులపై లాఠీ చార్జికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన**
**- రేపు విద్యాసంస్థల బంద్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు**





**ఎమ్మిగనూరు జూలై 23 (వన్ నేషన్):** నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైత న్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంజహళ్లి మహదేవ్ మాదిగలు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతికి ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు చేసిన లాటిఛార్జికి నిరసనగా పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన చెందారు. 21 రోజులుగా సోనం వాంగ్ చుక్ ఆమరణ దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, పైగా అక్రమ అరెస్టు చేసి ఆసుపత్రికి తరలించడం మోడీ నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. దేశ విద్యావ్యవస్థలో సమూల మార్పులు కావాలని నీటి పరీక్ష విధానం రద్దుచేసి రాష్ట్రాల వారిగా మెడికల్ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు చేపట్టిన రేపటి విద్యాసంస్థల బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముగతి కుమార్ మాదిగ, జకరయ్య మాదిగ, దేవరాజ్ మాదిగ, యిర్మీయా మాదిగ, పార్లపల్లి తిక్కయ్య మాదిగ, హాలహర్వి గాలెన్న మాదిగ, ఎస్.నాగలాపురం దేవవరం మాదిగ, గోనెగండ్ల నాగరాజు మాదిగ, చిన్న మర్రివీడు రత్నం మాదిగ, పార్లపల్లి పురుషోత్తం మాదిగ, సాల్మన్ మాదిగ, పెద్దయ్య మాదిగ, ప్రకాష్ మాదిగ, పార్లపల్లి యోహాను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి -- అడవికి ఆత్మ

వారి గుడిసె చిన్నదై ఉండవచ్చు...
కానీ మా హృదయం విశ్వం అంత విశాలం..!
అడవే వారి ఊరు... ప్రకృతే వారి శ్వాస,
కొండలే వారి గోడలు... పచ్చని చెట్ల మధ్యే వారి జీవితం..!
నదుల నడకలో నాగరికతను చూసినవాళ్లు
అడవుల నిశ్శబ్దంలో జీవన వేదాన్ని చదివినవాళ్లు..!
ఆకాశం మొదటి నీలిమను ధరించినవాళ్లు
భూమి తొలి పరిమళాన్ని ఆస్వాదించినవాళ్లు..!
పక్షుల పాటలతో మేల్కొనే వారి ఉదయం...
చెట్ల నరికివేత తో వారి సంతోషాన్ని చెరచినాం..!
వాగుల గలగలలతో సాగే వారి జీవనం ...
అభివృద్ధి పేరుతో వారి అడుగులు చెరచినాం..!
ఓ సమాజమా...
వారి ఉనికిని కనికరంతో చూడకు,
గౌరవంతో ఆలింగనం చేసుకో..!
వారి సంస్కృతిని మ్యూజియంలో దాచకు,
భవిష్యత్తు తరాలకు వెలుగుగా అందించుకో..!
అడవులని కాపాడుకుందాం,



ఆదివాసిలకు అండగా నిలుద్దాం.

రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం, చరవాణి 9347042218.

## ఘట్కేసర్ సర్కిల్ ఇంచార్జి ఏసిపిగా ఏ. శ్రీధర్



**ఘట్కేసర్ /జులై 23 /వన్ నేషన్ :** కరీంనగర్ జిల్లా జిమ్మికుంట మున్సిపల్ టీపీఓగా విధులు నిర్వర్తించిన ఏ. శ్రీధర్, తాజాగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లోని ఘట్కే సర్ సర్కిల్ ఇన్‌చార్జి ఏసీపీగా పదవీ బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, నిర్మాణదారులు అందరూ మున్సిప ల్ నిబంధనలను ఖచ్చితం గా పాటించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### ఖమ్మం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సేవా పథకం అందుకున్న

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ అమీర్ అలీ



**ఖమ్మం, జులై 23 (వన్ నేషన్):** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ అమీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వం అందించే సేవా పథకం పురస్కారం ఖమ్మం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన అమీర్ అలీ చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, తండ్రికి తోడ్పడుతూ డిగ్రీ విద్యను పూర్తి చేశారు. అనంతరం 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 42 సంవత్సరాల పాటు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించిన ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కోర్టు రైటర్, సీసీఎస్, ట్రాఫిక్ తదితర కీలక విభాగాల్లో సేవలందించారు. తన కృషి, అంకితభావంతో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి ఎస్ఐగా పదోన్నతి పొందారు. పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకం పురస్కారానికి ఎంపిక చేయగా, ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆ పురస్కారాన్ని అందజేసి అమీర్ అలీ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, తోటి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది అమీర్ అలీని ఘనంగా అభినందిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రామన్నపేట నూతన సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన మోలుగురి రవి



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 23, (వన్ నేషన్) :** రామన్నపేట మండలం పోలీస్ స్టేషన్ నూతన సిఐగా మోలుగురి,రవి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల డిటిసి నుంచి బదిలీ పై ఆయన రామన్నపేటకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల సహకారంతో ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు,శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సమాజానికి విఘాతం కలిగించే వారిపై చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఇప్పటివరకు ఇక్కడ రామన్నపేట సిఐగా పనిచేసిన ఎన్. వెంకటేశ్వర్లు మల్టీజోన్ -2కు బదిలీ అయ్యారు.

వైద్య రంగంలో సంస్కరణలే లక్ష్యం: రాష్ట్ర బీజేపీ మాజీ మెడికల్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ భాస్కర్ రావు కనతాల...

## హైదరాబాద్‌లో 'తెలంగాణ హెల్త్‌కేర్ పాలసీ' సింపోజియం



**హైదరాబాద్, జూలై 23 (వన్ నేషన్):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య రంగంలో సమూల మార్పు లు తీసుకురావడమే లక్ష్యం గా, వైద్య రంగ నిపుణులు మరియు మేధావులతో చర్చించేందుకు ఒక వేదిక సిద్ధమైంది. జూలై 26 తేదీ 2026 (ఆదివారం) న హైద రాబాద్‌లోని నారాయణ గూడ, కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీలోని సర్దార్ పటేల్ హాల్‌లో 'తెలంగాణ హెల్త్‌కేర్ పాలసీ 'పై రాష్ట్ర స్థాయి సింపోజి యం మరియు 'ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డ్స్' ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించ నున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీజేపీ మాజీ మెడికల్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ భాస్కర్ రావు కనతాల తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ రావు మీడియాతో మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ సింపోజియం ముఖ్య ఉద్దేశ్యం. వైద్య రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్ అవసరాలు మరియు ఆరోగ్య విధానా ల్లో తీసుకురావాల్సిన మార్పులపై ఇక్కడ సమగ్రం గా చర్చించనున్నాము" అని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సదస్సు కొనసాగుతుందని ఆయన వివరించారు.

### అవార్డులతో వైద్యుల సేవలకు గుర్తింపు:

వైద్య వృత్తిలో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తున్న ఉత్తమ వైద్యులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు 'ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డ్స్'ను ఈ వేదికపై ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ భాస్కర్ రావు వెల్లడించారు హాజరుకాను న్న ప్రముఖులు ఈ ప్రతిష్టా త్మక కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నా రు. కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజ య్ కుమార్ మరియు రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ అతిథులుగా విచ్చేయనున్నారు. వీరితో పాటు రాష్ట్రంలోని పలువు రు ప్రజాప్రతినిధులు, ప్రము ఖ వైద్యులు, ఆరోగ్య రంగ నిపుణులు ఈ కార్యక్రమం లో పాల్గొననున్నారు. బీజేపీ స్టేట్ మెడికల్ సెల్ కన్వీనర్ డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సు, రాష్ట్ర ఆరోగ్య విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుందని డాక్టర్ భాస్కర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్య రంగా నికి చెందిన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

### రియల్ ఎస్టేట్ రంగంలో విశిష్ట సేవలకు

## డా. అర్జున్ కొమ్మలపాటి, సంధ్యారాణి కొమ్మలపాటికి అరుదైన గౌరవాలు

**హైదరాబాద్, జూలై 23 (వన్ నేషన్):** రియల్ ఎస్టేట్ రంగంలో రెండు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించిన ఆర్ణా ఇన్‌ఫ్రా డెవలపర్స్ మరియు ఓపెన్ ప్లాట్స్ అండ్ విల్లాస్ డాట్ కామ్ సంస్థల వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డా. అర్జున్ కొమ్మలపాటి పలు ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకుని తన ప్రతిభను చాటుకున్నారు. సమాచార సాంకేతిక రంగంతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో సుమారు 20 ఏళ్ల అనుభవంతో ముందుకు సాగుతున్న డా. అర్జున్ కొమ్మలపాటి సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్, ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు, స్వర్ణ నంది పురస్కారం, విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్--2026 అవార్డులు లభించాయి. వ్యాపార విజయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటూ సమాజానికి తన వంతు సేవలు అందిస్తున్నారు. అదే సంస్థ డైరెక్టర్ సంధ్యారాణి



కొమ్మలపాటి కూడా రియల్ ఎస్టేట్ రంగంలో సమర్థవంతమైన నాయకత్వం ప్రదర్శిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమెకు జాతీయ బంగారు నంది అవార్డు--2026 ప్రదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డా. అర్జున్ కొమ్మలపాటి, సంధ్యారాణి కొమ్మలపాటిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వక్ఫ్ లో రాజకీయ నేతల చదరంగం

### అధికారుల తీరుపై స్థానికు ల ఆగ్రహం..

**బోడుప్పల్ / జూలై 23 /వన్ నేషన్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్-10 మరోసారి అక్రమ నిర్మాణాల అడ్డాగా మారింది. ఒకప్పు డు 'అక్రమ కట్టడాలు' అని ముద్ర వేసి అధికారులు కూల్చివేసిన





అదే స్థలాల్లో, ఇప్పుడు మళ్లీ నిర్మాణాలు జోరుగా సాగుతుండటం తీవ్ర వివాదానికి దారి తీస్తోం ది. ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జా కోరల్లో చిక్కుకున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బొల్లిగూడెం సమీపంలోని బాలాజీ నగర్ కాలనీలో సర్వే నంబర్-69 పరిధిలో వక్ఫ్ బోర్డుకు చెందిన విలు వైన భూమి ఉంది. గతంలో ఇక్కడ అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను అధికారులు తూతూ మంత్రంగా కూల్చి వేశారు. రాజకీయ అండదండలతో తప్పుడు పత్రాలను సృష్టించి, మున్సిపల్ ఖజానాకు గండి కొడుతూ, కోట్ల రూపాయల అక్రమ సంపాదనకు కొందరు పాల్పడుతున్నారని మండి పడుతున్నారు. పాలకవర్గం పదవీకాలం ముగిసిన తర్వాత సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు మాత్రం విచ్చలవిడిగా సాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్-10లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నప్పటికీ, రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి బాధ్యతలను విస్మరి స్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వక్ఫ్ బోర్డు భూములే కాకుండా, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, కుంట లు సైతం కబ్జాదారుల వశమవుతున్నా సంబంధిత శాఖల అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందిం చి, బోడుప్పల్ సర్కిల్- 10 లో జరుగు తున్న అక్రమాలపై సమగ్ర విచా రణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తప్పుడు పత్రాలను సృష్టించి అనుమతులు మంజూరు చేసిన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన ప్రభుత్వ, వక్ఫ్ బోర్డు భూముల ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా కేటీఆర్‌కు స్వాగతం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు



**బోడుప్పల్ / జూలై 23,/వన్ నేషన్:** వరంగల్ పర్యటనలో భాగం గా వెళ్తున్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు బోడుప్పల్‌లో బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బోడుప్పల్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పుట్టిన రోజు ముందస్తు శుభాకాంక్షలు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌ను శాలువాలతో సన్మానించి, ఆయనకు ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన రాకతో స్థానిక నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,



మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త రవి, లక్ష్మీ గౌడ్, చక్రపాణి, శ్రీధర్ గౌడ్, వై. శ్రీహరి గౌడ్, రవికుమార్ మరియు యూత్ నాయకులు ఉప్పరి విజయ్, మైసగళ్ళ శ్రీకాంత్, దుర్గపు కృష్ణ గౌడ్, శేఖర్, సోమన్న గౌడ్, కుమార్ ముదిరాజ్, శ్రీనివాస చారి, షకీల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**